1. పాపులకొరకై – ప్రాణముఁ బెట్టిన – ప్రభు నిలఁ దలఁచవె యో మనసా = శాపము నంతయుఁ – జక్కఁగ నోర్చిన – శాంతుని పొగడవె యో మనసా ॥యేసుని॥

2. కష్టములలో మన – కండగ నుండిన – కర్తను దలఁచవె యో మనసా = నష్టములన్నియు – నణఁచిన యాగురు – శ్రేష్ఠుని పొగడవె యో మనసా ॥యేసుని॥

3. మరణతతిని మన – శరణుగ నుండెడు – మాన్యునిఁ దలఁచవె యో మనసా = కరుణను మన క–న్నీటిని దుడిచిన – కర్తను పొగడవె యో మనసా ॥యేసుని॥

4. ప్రార్థనలు విని – ఫలముల నొసఁగిన – ప్రభు నిఁక దలఁచవె యో మనసా = వర్థనఁ గోరుచు – శ్రద్ధతో దిద్దిన – వంద్యుని పొగడవె యో మనసా ॥యేసుని॥

5. వంచనలేక – వరముల నొసఁగిన వరదునిఁ దలఁచవె యో మనసా = కొంచెము కాని – కూర్మితో దేవుని – కొమరుని పొగడవె యో మనసా ॥యేసుని॥

– దొరసామి ఆరోగ్యము

## 174 యేసు మన ప్రియబంధువు

రా – ఆహిరి తా – ఆది

యేసువంటి ప్రియ బంధుఁడు నాకిఁక – నిహ పరములలో లేఁడన్న = [1]భాసురముగ నిజ భక్తుల కది యను – భవ [2]గోచర మెపు డగు నన్న ॥యేసు॥

1. ఊరుపేరు పరువులు [3]మురువులు మరి – యూడఁగొట్టబడినను గాని = [4]కూరిమితో క్రీస్తుడు మాకుండినఁ – కొదువరాదు గొప్పయు పోదు ॥యేసు॥

2. [5]ఆడికలు తిరస్కారంబులు మా – కవమానము లున్నన్ గాని = తోడు క్రీస్తుఁడు మాకుండినను త్రోవఁ దప్పము ఓడిపోము ॥యేసు॥

[1]శ్రేష్టతరము. [2]తెలియబడినది. [3]సొగసులు [4]ప్రేమ. [5]అపకీర్తులు.



3. తగ్గుపాటులును సిగ్గుపాటులును – దలమీఁదను వ్రాలినగాని = దగ్గర మా పాలిటఁ ప్రభువుండగ – సిగ్గును బొందుము తగ్గునఁ [1]గుందము ॥యేసు॥

4. ఎన్నెన్నో శోధన బాధలు చెల – రేగి మనలఁ జుట్టిన యపుడు = కన్న తండ్రివలె నోదార్చుచుఁ దన –ఘన వాగ్బలమున దునుమును వానిని ॥యేసు॥

5. మనసు క్రుంగి పలు చింతలచేత – మట్టఁబడిన వేళను మాకుఁ = తన వాగ్దత్తములను జేతుల లే – వనెత్తి యెంతో సంతస మొసఁగును ॥యేసు॥

6. తల్లిదండ్రులు విడిచిన గాని – తాను వదలఁ డెప్పుడు మమ్ము = ఉల్లమునెత్తి పిలిచిన వేళ – నోహో యనుచు దరికి వచ్చు ॥యేసు॥

7. అతఁ డుండని పరమండలము ఇక – వెదకినగాని యగపడదు = క్షతినాతఁడు మా మతిని వసించిన – అతులిత సౌఖ్యం బదియే మోక్షము ॥యేసు॥

– పురుషోత్తమ చౌధరి

## 175 క్రీస్తు ప్రేమ సాటిలేనిది

రా – మారువ (చాయ: ఉన్న పాటున వచ్చు) తా – అట

ఏమి లేదు సుమీ జగములో యేసుని – ప్రేమ సారము కన్నను = [2]పామరం బేటికి వృధా కను[3] – దామరలు మూయగనె చీకటి – యౌ మనంబున నెల్ల సత్యము – గామి గని సర్వంబు విడువుఁ ॥దేమి॥

1. [4]దార పుత్రాది బంధు [5]శ్రేణిపై మమ – కార భావము జెందుచుఁ – దద్విషయమై – కోరి దుఃఖము లొందుచు – భ్రమఁ గుందుచు = భూరి మాయా జాల బంధా – కార మిది యని తెలియ కీ సం – సార మంతయు నాది నాదని – యూరకే చెడిపోవ నేటికి ॥నేమి॥

2. ఈ దేహమునకుఁ బ్రాణమునకు సంబంధ – మించు కైనఁ గలదా – దేహాత్మలకు – భేదము గన వలదా – బుద్ధి గొన వలదా = యాది నే దేహము – నాత్మ [7]స – మాదరంబున నుండు నా తను – వీ ధరిత్రిని విడచి చను నపుడే [8]దయామృతవార్ధి దిక్కగు ॥నేమి॥

[1]దుఃఖింపము. [2]మోహము. [3]పద్మములవంటి కన్నులు. [4]భార్య. [5]సమూహము [6]వలతాళ్లవంటిది. [7]మిగుల నాదరణయందు. [8]దయారసమునకు సముద్రమువంటివాఁడు.